# బిజెపికే టిడిపి మద్దతు




టిడిపి నేత వాసిరెడ్డి

2 లో


ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 08 | మే | 2024
పేజీలు 7


# 'ఇంటర్నేషనల్' దోపిడీని ఆపేదెవరు..!?

-కోట్లు కురిపిస్తున్న తల్లిదండ్రుల బలహీనత
-రకరకాల పేర్లతో విద్యాలయాలు.. పేరుకో ఫీజు
-'పంట' విపరీతం.. దోపిడీ అపరిమితం




**విద్యార్థుల తల్లిదండ్రుల బలహీనత కొందరి పాలిట వరంగా మారి కోట్లు కురిపిస్తుంది. తమను అడ్డుకునే నాథుడేవరంటూ ఇష్టానుసారంగా ఫీజులు పెంచేస్తూ విద్యా దోపిడీదారుల వరుసలో ముందు నిలుస్తున్నారు.** నియమ నిబంధనలు ఇక్కడ పని చేయవు. ఫీజు ఎంత అంటే ఆయన నోటికి మొక్కాల్సిందే. శృతిమించిన విద్యా దోపిడీ నగరంలోని పలు ప్రాంతాలకు విస్తరించి ఇప్పుడు ఇంటర్నేషనల్ కు చేరింది. ప్రభుత్వ వైఫల్యం ప్రైవేటు విద్య పై పెరుగుతున్న మోజు దోపిడీకి ఊతగా నిలుస్తుంది. ఏ తరగతి ఎంత ఫీజు వసూలు చేయాలి అనే నిబంధన లేకపోవడం అధికారులు విద్యా దోపిడీ పై దృష్టి సారించకపోవడంతో అధిక ఫీజు వసూలు దారులకు పని సులువైంది. పదేళ్లలో పొగేసుకున్నది చాలదన్నట్లు మరింత దోచుకోవాలన్న తపన మరో దోపిడీ కేంద్రానికి ఊపిరి పోసింది. దోపిడీ తీరు ఇట్లుంటే సంస్థ యాజమానిని కదిలిస్తే చాలు దేశంలోనే కాదు ప్రపంచంలో ఏ నీతిమంతుడు చెప్పని మాటలు సైతం లోగొంతుకతో చెప్పి సునాయసంగా విద్యార్థుల తల్లిదండ్రులను సెకన్‌లో ఖురిడి కొట్టించగలడు. ఇక ప్రపంచంలో నిఖార్సు అయిన కమ్యూనిస్టుకు నేనే ఉదాహరణ అంటూ కమ్యూనిస్టు వేదికల పైనా అప్పుడప్పుడు ఉపన్యాసం దంచేస్తున్నాడు. దోపిడీకి వ్యతిరేకంగా ఈ పెద్ద మనిషి మాట్లాడినట్లుగా మరెవరు మాట్లాడలేరంటే అతిశయోక్తి కాదు. ఇంతకి ఈ పెద్దమనిషి ఎవరో విద్యా వ్యవస్థతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి తెలిసిపోయే ఉంటుంది. ఫీజుల వసూళ్లు శృతిమించి విద్యార్థుల తల్లిదండ్రులు ఆస్తులు అమ్ముకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఫీజుల నియంత్రణపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ప్రజాపక్షం/ఖమ్మం

2 లో

## కాంగ్రెస్ వల్లే ప్రజలకు సాగు, తాగునీటి కష్టాలు




-కాంగ్రెస్‌కు మాటలే తప్ప చేతలు సాధ్యం కాదు
-ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కాంగ్రెస్ విధానం వల్లే రాష్ట్రంలోని ప్రజలకు తాగు, సాగు నీటి కష్టాలు వచ్చాయని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ అంటే కేవలం మాటలకే పరిమితం తప్ప చేతలకు సాధ్యం కాదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రఘునాథపాలెం మండల పరిధి లోని కోటపాడు, కోయచలక,

మిగతా 2లో..

## భద్రాచలంలో శ్రీరాముడు.. ఖమ్మంలో రఘురాముడు




-హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించండి
-సినీ హీరో విక్టరీ వెంకటేష్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : భద్రాచలంలో శ్రీరాముడు, ఖమ్మంలో రఘురాంరెడ్డి ప్రజలకు అండగా ఉంటారని సినీ నటుడు విక్టరీ వెంకటేష్ తెలిపారు. ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సినీ నటుడు విక్టరీ వెంకటేష్

మిగతా 2లో..

# ‘ఇంటర్నేషనల్’ దోపిడీని ఆపేదెవరు..!?






ప్రజాపక్షం/ ఖమ్మం : ప్రభుత్వ విద్యా వ్యవస్థలో లోపాలు అన్నింటికి మించి ప్రైవేటు విద్యా సంస్థలలో చదివితేనే చదువుకున్నట్లు అన్న భావనను సొమ్ము చేసుకుంటున్నారు కొందరు. విద్యాలయాల స్థాపన దాని నిర్వహణ సామాన్య విషయమేమీ కాదు. విద్యార్థుల నుంచి ఫీజు వసూళ్లు, సిబ్బందికి వేతనాల చెల్లింపు తప్పదు. కానీ ఖమ్మంజిల్లాలోనే కాదు హైదరాబాద్ మహా నగరంలోని పేరెన్నిక గల విద్యాలయాలకు మించి ఫీజులు వసూలు చేస్తుండడం రకరకాల పేర్లు పెట్టి పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేయడమే లక్ష్యంగా విద్యను బోధించే ఆలయాలను స్థాపించడం విద్య పేరుతో దోపిడీ కాక మరేమిటన్న ప్రశ్న తలెత్తుతుంది. ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న కొందరి విద్యా సంస్థల నిర్వహణ ఇప్పుడు తల్లిదండ్రులకు శాపంగా మారింది. ప్రతి ప్రైవేటు విద్యా సంస్థ ఫీజులు వసూలు చేయడం తప్పనిసరి కానీ ఖమ్మంలోని ఓ విద్యాలయం ఫీజుల తీరు వింటుంటే ముచ్చెమటలు పోయక తప్పదు. అడ్మిషన్ ఫీజే రూ 10వేలట ఇక ఆ తర్వాత ఎంత చెబుతారో వారి నోటికి మొక్కాల్సిందే. మొదట అడ్మిషన్లు ముగిశాయంటూ సన్నగా మొదలుపెడతారు పరీక్ష రాయలంటారు. ఆ తర్వాత ఫీజు సంగతి చెబుతారు ఆ సమయంలో ఎంత చెబితే అంతే. తమ పిల్లలను అక్కడే చదివించాలన్న కోరికతో ఎవరి చేతనైనా చెప్పిస్తే చాలు అసలే చదివే అవకాశం ఉండదు. ఫీజులకు తగినట్లు విద్యా బోధన ఉండాలి కదా అని ఎవరైనా ప్రశ్నిస్తే ఉన్నతాధికారుల పిల్లలు, ప్రముఖుల పిల్లలు మా దగ్గరే చదువుతుంటారు. స్థాయి లేకుంటే ఇంత మంది విద్యార్థులు ఉంటారా అన్న లాజిక్కు సమాధానం దొరకదు. నా ఫీజులు నా ఇష్టం అంటే ఇక ప్రభుత్వాలు ఎందుకు అన్న ప్రశ్న తలెత్తక మానదు. నా ఫీజులు ఇంతే ఇష్టమైతేనే చేరుతారు అని అంటే నియంత్రించాల్సిన అధికారులు ఏమి చెబుతారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అనేక బహిరంగ వేదికల మీద ఫీజుల నియంత్రణకు సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు శృతిమించిన విద్యా దోపిడీని అరికట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. చిన్న చిన్న ప్రైవేటు విద్యా సంస్థలు ఏ తప్పు చేయకపోయినా ఏదో ఒక వంకతో ఆ యాజమాన్యాలను వేదించే జిల్లా విద్యాశాఖాధికారులు అది పెద్ద దోపిడీ సంస్థల వైపు కన్నెత్తి చూడక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. కాకులు కొట్టి గద్దలకు వేసినట్లు చిన్న చిన్న విద్యా సంస్థలను ఇబ్బందులు పెట్టి వాటి మూసివేత ద్వారా కార్పొరేట్ స్థాయి విద్యా సంస్థలకు పరోక్షంగా జిల్లా విద్యాశాఖాధికారులు సహకరిస్తున్నారు. విద్యాశాఖాధికారుల తీరు ఇకనైనా మార్చుకోవాల్సి ఉంది. అడ్డు అదుపు లేని విద్యా దోపిడీ పై విద్యారంగ ప్రముఖులు, విద్యార్థి సంఘాలు సైతం దృష్టి సారించాల్సి ఉంది.

# బిజెపికే టిడిపి మద్దతు

ప్రజాపక్షం/ ఖమ్మం : తెలుగుదేశం పార్టీ నిర్ణయం మేరకు ఖమ్మం పార్లమెంటు పరిధిలో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు మద్దతునిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం తెలిపారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి కలిసి పని చేస్తున్నాయని తెలంగాణలో కూడా ఎన్డిఏ భాగస్వామ్య పక్షమైన బిజెపికే మద్దతునిస్తున్నామన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయనందున బిజెపికి మద్దతునిస్తామని రామనాథం తెలిపారు. అధిష్ఠానం నిర్ణయం మేరకు బిజెపి అభ్యర్థి గెలుపుకు టిడిపి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు కొండబాల కరుణాకర్, మల్లాది హన్మంతరావు, కేతినేని హరీష్, కన్నెటి పృథ్వీ, మల్లెంపాటి అప్పారావు, కాపా కృష్ణమోహన్, గుత్తా సీతయ్య, బిజెపి నాయకులు తనగాల వెంకట్రామయ్య, సున్నా రవి, చావా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో శ్రీరాముడు..
# ఖమ్మంలో రఘురాముడు



(మొదటిపేజీ తరువాయి)

ఖమ్మం నగరంలో మంగళవారం రోడ్డు షో నిర్వహించా రు. ఈ రోడ్డు షోలో వెంకటేష్ అభిమానులు , కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలి వ చ్చారు దారి పొడవునా విక్టరీ వెంకటేష్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డి గుర్తు హస్తంకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రఘురాంరెడ్డిని గెలిపిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తారని తెలిపారు. సినిమా డైలాగులు చెపుతు వెంకటేష్ అభిమానులను, కార్యకర్తలను ఉర్రుతలూగించారు. ఎని సెంటర్ సింగిల్ హ్యాండ్ అంటూ వెంకటేష్ డైలాగులు చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రామసహాయం రఘురాంరెడ్డి తనతో పాటు విక్టరీ వెంకటేష్‌కు వియ్యంకుడని మా ఇద్దరికి ఆయన ముద్దుల వియ్యంకుడని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్, మువ్వా విజయ్‌బాబు, తుమ్మల యుగంధర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వల్లే ప్రజలకు సాగు, తాగునీటి కష్టాలు



(మొదటిపేజీ తరువాయి)

రేగుల చలక గ్రామాల్లో నామ నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల ప్రదేశం వద్ద కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ కేసిఆర్ పాలనలో రైతులకు 24 గంటలు విద్యుత్ ఉచితంగా అందించామన్నారు. ఇప్పుడు రైతులకు విద్యుత్ సరిగ్గా వస్తుందా అని ప్రశ్నించారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా గ్రామాల్లోని చెరువులను పునరుద్ధరించి పూడిక తీసి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. తద్వారా గడిచిన తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో అన్ని చెరువులు నిండు వేసవిలో కూడా నీరు ఉండేవన్నారు. కాంగ్రెస్ అసమర్థత వల్ల రాష్ట్రంలో సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ఇప్పటి వరకు రైతుబంధు వేయలేదని కేసిఆర్ ప్రశ్నించిన తర్వాతే రైతుబంధు పడుతుందన్నారు. ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయడం లేదని రూ. 500లకే గ్యాస్ సిలెండర్ ఇస్తామని ప్రగ్భాలాలు పలికి ఎంత మందికి ఇచ్చారో తెలపాలన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎంత మందికి ఇచ్చారో తెలపాలన్నారు. అమలు కానీ హామీలను కాంగ్రెస్ ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నామ నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గుత్తా రవి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరునాయక్, నాయకులు మద్దినేని వెంకటరమణ, మాజీ సర్పంచ్ మాధంశెట్టి హరిప్రసాద్, రామారావు, మాజీ ఉపసర్పంచ్‌లు కొంటెముక్కుల వెంకటేశ్వర్లు, నున్నా వెంకటేశ్వర్లు, కుతుంబాక నరేష్, దొంతు సత్యనారాయణ, నున్నా శ్రీనివాసరావు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించండి

**-కాంగ్రెస్ గెలుపుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ**

**-ఇన్సాఫ్ నాయకులు మహ్మద్ సలాం**



ప్రజాపక్షం/ ఖమ్మం : మతం పేరుతో దేశ ప్రజల మధ్య విభజన సృష్టించి మరోసారి దేశాన్ని ఏలాలని ప్రయత్నిస్తున్న బిజెపిని చిత్తు చిత్తుగా ఓడించాలని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి సలాం కోరారు. రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగ మార్పు పై బిజెపి ప్రధానంగా దృష్టిసారించిందని ఈసారి గెలిస్తే రాజ్యాంగమే ప్రమాదంలో పడుతుందన్నారు. ఇన్సాఫ్ సమావేశం మంగళవారం ఎస్‌కె రెహ్మాన్ అధ్యక్షతన లెనిన్ నగర్‌లో జరిగింది. ఈ సమావేశంలో మహ్మద్ సలాం మాట్లాడుతూ ఓటే మన ఆయుధమని ఓటుతోనే బిజెపికి సమాధానం చెప్పే అవకాశం వచ్చిందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు బిజెపి మరోసారి గెలిస్తే దేశంలో జీవించడానికి ఇబ్బందులు పడాలన్నారు. దేశ భవిష్యత్తు, రాజ్యాంగ పరిరక్షణ, రిజర్వేషన్లు కొనసాగాలంటే సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలన్నారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ గెలుపుకు ప్రతి ఇన్సాఫ్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎండి రెహ్మాన్, ముజామిల్, జాహుర్, ఖాసింపాషా, ఎస్‌డి ఉస్మాన్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**-నామను అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**-ఎంపి వద్దిరాజు రవిచంద్ర**

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నామ నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు లు సుజాతనగర్‌లో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ ప్రోత్సాహంతో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం నియోజక వర్గాన్ని రూ. 3వేల కోట్లతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. హైదరాబాద్ నగరం మాదిరిగా రోడ్లు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించారని తెలిపారు. ప్రజలకు పాలన మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో కేసిఆర్ 23 కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు.ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ కొత్తగూడెం జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాలను రద్దు చేసే యోచనలో ఉందన్నారు. జిల్లాల విభజనతో కొత్తగూడెంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు భూముల విలువలు పెరిగాయన్నారు. జిల్లాలను రద్దు చేస్తే ఈ ప్రాంత అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తప్పు చేశామని భావిస్తున్న తరుణంలో పార్లమెంటుకు ఎన్నికలు వచ్చాయని తెలిపారు. తెలంగాణ ప్రజల తరుపున బలమైన వాణి వినిపించే నామ నాగేశ్వరరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనమా రాఘవేంద్రరావు, ఉప్పాల వెంకటరమణ పాల్గొన్నారు.

## నేడు సంగబత్తుల సంస్మరణ సభ



ప్రజాపక్షం/ కూసుమంచి : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సంగబత్తుల వెంకటరెడ్డి సంస్మరణ సభ ఈనెల 8న గైగొళ్లపల్లిలో జరుగుతుందని మండల కార్యదర్శి నర్సింహా నేడొక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు జరిగే ఈ సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్, మండల నాయకులు మల్లేష్ తో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొంటారని నర్సింహా తెలిపారు.

# కాంగ్రెస్‌లో పలు కుటుంబాలు చేరిక

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 4, 5 డివిజన్లలో బిఆర్ఎస్ నుంచి పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. మంగళవారం ఐదవ డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన భారతి చంద్రం కార్యాలయం వద్ద ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 4, 5 డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ నాయకులు గుండోజు రామాచారి, బంటు రాజేష్, గుగ్గిళ్ల జనర్ధానాచారి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బిఆర్ఎస్ పాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. బిఆర్ఎస్, బిజెపి రెండు ఒక్కటేనన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ నల్ల ధనాన్ని వెనక్కి తీసుకు వచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. బిజెపి పాలనలో నిత్యావసర వస్తువులు, పెట్రో, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి లకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని అదేవిధంగా దేశంలో



కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇచ్చిన ఐదు న్యాయ గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘు రాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లెబోయిన భారతి చంద్రం, యల్లంపల్లి హన్మంతరావు, పంతంగి వెంకటేశ్వర్లు, తమ్మినేని వెంకటేశ్వరరావు, భూక్యా రమేష్, ఈదర నరేష్, తోట సైదులు, షరీఫ్, మేకల వీరయ్య, ఆకారపు కృష్ణవేణి, రెడ్డబోయిన వరలక్ష్మి, విజయ్, సుభాని, రామకృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న నరేంద్రమోడీని గద్దె దించాలి



**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

**ప్రజాపక్షం/ తల్లాడ :** నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకిక వాదం పెను ప్రమాదంలో పడ్డాయని, కులం, మతం పేరుతో ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డిని గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. సిపిఐ తల్లాడ మండల కమిటీ సమావేశం పినపాకలో సిపిఐ సీనియర్ నాయకులు నల్లమోతు నర్సింహారావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చడం కోసం మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చటం అని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అంబాని, ఆదానిలకు కట్టబెట్టి ఈ దేశాన్ని విచ్చిన్నం చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని, ప్రభుత్వరంగం సంస్థలతో పాటు వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ఈ దేశ రైతులను విచ్చిన్నం చేసే కుట్రలకు పాల్పడుతుందని అన్నారు. మళ్లీ మోడీ అధికారంలోకి వస్తే నల్ల చట్టాలను అమలు చేయడం ఖాయమని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి సపోర్ట్ చేస్తున్న పార్టీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను, ఖమ్మం ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని హస్తం గుర్తు మీదు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్, సిపిఐ సీనియర్ నాయకులు తమర వెంకటేశ్వర్లు, వ్య.కా.సం నాయకులు స్వర్ణ రాయప్ప, మహిళా సమైఖ్య సత్తుపల్లి డివిజన్ నాయకులు ఎస్‌కె.రంజాన్‌బీ, పటాన్, మదార్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నామను భారీ మెజారిటీతో గెలిపించండి



**ఉపాధి హామీ కూలీలతో మెచ్చా**

**ప్రజాపక్షం/దమ్మపేట:** ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి నామా నాగేశ్వరరావుని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఉపాధి హామీ కూలీలను కోరారు. మంగళవారం మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో ఆయన ఉపాధి హామీ కూలీలను కలుసుకొని ఆత్మీయంగా మాట్లాడుతూ మన కోసం, మన రాష్ట్రం కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలు అమలు చేసే పనిలో లేదని, అలాగే కేంద్రంలో కూడా తెలంగాణ రాష్ట్రంపై చిన్న చూపు చూస్తున్నారని, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మరియు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పై పోరాడడానికి బీఆర్ఎస్ ఎప్పుడు సిద్ధంగా ఉందని, మన కోసం, మన రాష్ట్రం కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీనే అని, 13వ తేదీన జరిగే ఎన్నికల్లో క్రమ సంఖ్య 1 (కారు గుర్తు)పై తమ అమూల్యమైన ఓటు వేసి నామా నాగేశ్వరరావునని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోడెం గంగరాజు, జగ్గారం మాజీ ఊకె వెంకటేశ్వరరావు, సున్నం కృష్ణ, కాక భద్రయ్య, చంద్ర శేఖర్, చక్రయ్య, బాల కృష్ణ, వెంకటేశ్వరరావు, మల్లేష్, అశోక్, నడ్డి సత్యనారాయణ, ప్రదీప్ తదితరులు ఉన్నారు. అనంతరం అందరికి కూల్ డ్రింక్ లు అందజేశారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి నామ గెలుపు ఖాయం : లింగాల



**ప్రజాపక్షం/ బోనకల్ :** పార్లమెంట్‌లో మన సమస్యలు విన్పించే గొంతుకైన నామా నాగేశ్వరరావును ప్రజలు గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు కోరారు. మంగళవారం బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల, చిరునోముల గ్రామాల్లో ఉపాధి కూలీలను కలిసి కారు గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. అనంతరం జరిగిన బూత్ లెవల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రావడం కోసం పార్లమెంట్ బిల్లుకు తొలి సంతకం చేసిన గొప్ప నేత నామ అని, నామా నాగేశ్వరరావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. బూత్ లెవల్ నాయకులు సైనికుల్లా కష్టపడి నామ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి కొండ, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, సర్పంచ్ హుస్సేన్, మండల నాయకులు కాకాని శ్రీనివాసరావు, కంచర్ల అచ్చయ్య, సుధాకర్, మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని డాక్టర్ ప్రమీల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిన్న పిల్లల విషయంలో టీకాల విషయం 100% పూర్తిచేయాలని వ్యాక్సినేషన్ సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను ఎప్పటికప్పుడే ఆన్‌లైన్ చేసి పొందుపరచాలని సిబ్బందికి సూచించారు. వ్యాక్సినేషన్ కేంద్రంలో పరికరాల నిర్వహణను పరిశీలించి పలు జాగ్రత్తలను సూచనలను సూచించారు. అనంతరం ఆశా వర్కర్ల సమావేశంలో పాల్గొని ఆశల లక్ష్యాలను గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వైద్యాధికారి నవ్య కాంత్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన





**ప్రజాపక్షం/కల్లూరుః** పోలింగ్ కేంద్రాలను కేంద్ర ఎన్నికల పరిశీలకులు సంజయ్ కోల్టే మంగళవారం చిన్న కోరుకొండి, చెన్నూరు పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యు త్, రన్నింగ్ వాటర్, ర్యాంప్ సౌకర్యం, విశాలమైన వాతావరణం తదితర సౌకర్యాలను పరిశీలించారు. మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో పాల్గొనే సిబ్బందికి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో చంద్రశేఖర్, సెక్టోరియల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,బిఎల్ఓలు పాల్గొన్నారు.

# రంగారావుకు తుమ్మల పరామర్శ



**ప్రజాపక్షం/దమ్మపేటః** మండల పరిధిలోని పట్వారిగూడెంకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరంభ అనుచరుడు చెలికాని రంగారావును మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా రంగారావు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంట కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, తుమ్మల అభిమానులు ఉన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. విద్యార్థి మృతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో విద్యార్థి మృతి చెందిన సంఘటన ఖమ్మం నగరంలోని ఎనిమిదవ డివిజన్ వైఎస్ఆర్ నగర్ కాలనీ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కామేపల్లి మండలం తాళ్లగూడెం కు చెందిన కృష్ణ అనే వ్యక్తి ఆటోను కిరాయికి తీసుకుని నడిపిస్తూ వైఎస్ఆర్ నగర్ కాలనీలో ఉంటున్నాడు. కృష్ణ కుమారుడు విఘ్నేష్ (16) ఇటీవల పదవ తరగతి పూర్తి చేశాడు. ఈ క్రమంలో మంగళవారం కొణిజర్ల మండలం మునగాలకు వెళ్లి ద్విచక్ర వాహనం పై తిరిగి ఇంటికి వస్తుండగా వైఎస్ఆర్ కాలనీకి చెందిన భాస్కర్, ప్రశాంత్ లు ద్విచక్ర వాహనం పై వస్తూ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో విఘ్నేష్ అక్కడికక్కడే మృతిచెందగా తీవ్రగాయాలైన భాస్కర్, ప్రశాంత్ లను వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తన కుమారుడు ఉన్నత చదువులు చదివి ప్రయోజకుడై తమ కష్టాలు తీరుస్తాడని భావించిన తల్లిదండ్రులకు విఘ్నేష్ అకాల మరణం తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది. విఘ్నేష్ మృతితో తల్లిదండ్రుల రోదనలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ఖమ్మం అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్ హెచ్చరించారు. మంగళవారం సెక్టోరియల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దివ్యాంగులు ఓట్లు వేసేందుకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని అన్నారు. నూరు శాతం పోలింగ్ జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ సమయం మరోగంట పెంచిన విషయంను ఖచ్చితంగా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ను ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. అదే విధంగా జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు తీసకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి, సెక్టోరియల్ అధికారులు సి.హెచ్.శివ, ఓం ప్రకాష్, ఆశోక్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీని గద్దె దింపాలి



ప్రజాపక్షం/కల్లూరు: దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న నరేంద్ర మోడీని ఈ ఎన్నికల్లో ఓడించి గద్దె దింపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ప్రజలను కోరారు. మంగళవారం కల్లూరులోని సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యం రాజ్యాంగం, లౌకికవాదం పెను ప్రమాదంలో పడ్డాయని, కులం, మతం పేరుతో ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చడం కోసం మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చటం ఖాయమన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అంబానీ, అదాని కంపెనీలకు కట్టబెట్టి ఈ దేశాన్ని పిచ్చన్నం చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి ఈ దేశ రైతులను ఇచ్చేనం చేసే కుట్ర పాల్పడుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమికాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామీణ ప్రాంతాలలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం కార్యదర్శి దామాల దయాకర్ రావు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, డివిజన్ మహిళ నాయకురాలు షేక్ రంజాన్ బి, వెంకట్ నారాయణ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న ఉమ్మడి ప్రచారం



ప్రజాపక్షం/భద్రాచలం : కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయకు గెలుపును ఆకాంక్షిస్తూ సిపిఐ, సిపిఎం మిత్రపక్షాల ప్రచారం జోరందుకుంది. ఈ సందర్భంగా మంగళవారం మూడు పార్టీలకు చెందిన నాయకులు ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ దేశాన్ని పట్టి పీడించుకు తింటున్న మోడి పాలన అంతమొందాలంటే కాంగ్రెస్ అధికారంలోనికి రావాలని, రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశ సుభిక్షంగా ఉంటుందన్నారు. మిత్రపక్షాలు బలపరిచిన మహబూబాబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఎన్నికల గుర్తు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గతంలో ఎంపిగా చేసిన అనుభవంతో పాటు కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారని, ఆయన హయాంలో భద్రాచలం అభివృద్ధి జరిగిందన్నారు. గోదావరి నదిపై రెండో వంతెన ఏర్పాటుతో పాటు పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చెప్పారు. భద్రాచలం సంపూర్ణ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిగా గెలివాలని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు కాలనీల్లో కరపత్రాలు పంచి ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమలో భాగా శ్రీనివాసరెడ్డి తో పాటు సిపిఎం నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో వర్షంతో చల్లబడ్డ వాతావరణం

ప్రజాపక్షం/ అశ్వారావుపేట : భానుడు ప్రతాపం వలన తీవ్రమైన ఎండలతో సతమతమవుతూ ఉక్కపోత, ఎండ వేడికి బయటకు రాలేని పరిస్థితుల్లో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలకు వరుణ రూపంలో మంగళవారం ఒక్కసారిగా చలబడి ఒక మోస్తారు వర్షం పడింది. దీంతో ప్రజలకు కొంత ఉపశమనం లభించింది. ఈదురుగాలులు, పెద్ద పెద్ద శబ్దలతో కూడిన ఉరుములు, మెరుపులతో సుమారు గంటకుపైసగా వర్షం కురిసింది. దీంతో మండలంలోని మామిడి, వేరుశెనగ, పొగాకు పంటలకు మార్కెట్‌యాడ్‌లో కల్లాలపై ఆరబోసిన ధాన్యం లాంటి వాటికి కొంత మేర నష్టం జరిగింది. అలాగే ఈదురు గాలులతో కూడిన వర్షం పడటంతో అరటి పంటకు నష్టం వాటిల్లింది. రైతులు పండించిన పంటలను కాపాడుకునేందుకు పరుగులు తీశారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిఎస్పీ



ప్రజాపక్షం/కరకగూడెం: మండల కేంద్రమైన కరకగూడెం మండలంలోని కొత్తగూడెం, గొల్లగూడెం, చొప్పాల, అనంతారం, పద్మాపురం, చిరుమళ్ళలోగల పోలింగ్ స్టేషన్లను మణుగూరు డిఎస్‌పి రవీందర్‌రెడ్డి, ఇ/బి సిఐ కరుణాకర్, కరకగూడెం ఎస్సై రాజేందర్ తదితరులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పలు సూచనలు చేశారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**



ప్రజాపక్షం/దమ్మపేట: రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం దమ్మపేట మండలంలోని గండుగులపల్లి జారే మంగళవారం దమ్మపేట మండలంలోని గండుగులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన నియోజకవర్గ బూత్ స్థాయి సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మాటలు చెప్పే ప్రభుత్వం కాదు... చేతల్లో చేసి చూపించే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఒంటెద్దు పోకడలకు స్వస్తి పలికి, ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిను భారీ మెజారిటీతో గెలిపించే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికలకు ఎంతో సమయం లేదని, ఈ అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఓటర్లు మూడుసార్లు కలిసి, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో వివరించారని భవిష్యత్తులో ఏం చేయబోతుందో వివరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు నమ్మకం ఉందని, రానున్న రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కు భారీ మెజారిటీ రావడం కోసం వ్యూహాత్మక అడుగులు వేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో 5 వేల ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కట్రం స్వామి దొర, కాంగ్రెస్ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కొయ్యల అచ్యుతరావు, చెన్నారావు, జేష్ఠ సత్యనారాయణ చౌదరి, జూపల్లి రమేష్, కేవీ సత్యనారాయణ, బత్తుల అంజి, సాయిల నరసింహారావు, ఈశ్వర ప్రగడ నాగభూషన్ , తాళ్ల శంకర్రావు, ధర్మసోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని తుక్కు తుక్కుగా ఓడించాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి రంగారెడ్డి**



ప్రజాపక్షం/దమ్మపేట: ప్రజల మధ్య మత విద్వేషాలు ఏర్పరిచే బిజేపిను తుక్కు తుక్కుగా ఓడించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కెచ్చేల రంగారెడ్డి పిలుపునిచ్చారు. దమ్మపేట మండల సిపిఐ మాస్ లైన్ మండల స్థాయి కార్యకర్తల జనరల్ బాడీ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ అధ్యక్షతన మండల పరిధిలోని జమేధారుబంజర్ గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేచ్చేల రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ దేశానికి 18వ పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న వేళ ఈ ఎన్నికల్లో బిజెపి ఆర్ఎస్ఎస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కేచ్చేల రంగారెడ్డి పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా పాలిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం తాను ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని వారు అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, ఉపాధి కల్పన, విదేశాల నుంచి 75 లక్షల కోట్ల నల్లధనం రప్పించి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతా లో 15 లక్షల రూపాయలు వేస్తానని చెప్పి ప్రచారం చేసిందన్నారు. ఆచరణలో అమలు చేయలేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము, జిల్లా నాయకురాలు తోడు దుర్గమ్మ, మండల నాయకులు,బండి ఆదినారాయణ, వగ్గేల ప్రసాద్, తెల్లం నగేష్ , కొండ్రు లక్ష్మి , సున్నం జగన్, సున్నం క్రిష్టారావు, ఏఐపికెఎస్ నాయకులు పండూరి వీరబాబు, తాటి సత్యం, తామా రాముడు, కాకా రమేష్, కుంజా కాంతారావు, చాపా ముత్యాలరావు, కేసరి వెంకటేష్, వాడే జోగారావు, బొంత కుమార్, ఆకుల ప్రసాద్ జుజునూరి ముక్తేశ్వరి, గంగాధర నాగమణి, వూకే మహేష్, కాక లక్ష్మ డు, బొగ్గం మల్లికార్జున్, సున్నం రాజు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో వినోద్‌రావును గెలిపించండి



ప్రజాపక్షం/చంద్రుగొండ: గానుగపాడు గ్రామ పంచాయితీలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో భాగంగా గత ప్రభుత్వమైన బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి తీరని అన్యాయం చేశారని గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య కుమార్ నాయక్ ఆరోపించారు. అదే విధంగా రైతులకు విద్యార్థులకు, మహిళలకు ఆరు గ్యారెంటీల పేర్లతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మోసం చేయడం జరిగిందన్నారు. దేశంలో రామ రాజ్యం పాలన కావాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయిన తాండ్ర వినోద్‌రావు కమలం పువ్వు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఉచిత రేషన్ ఉపాధ్యాయుని పథకం, మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం , వీధిదీపాల నిర్మాణం ఇలాంటి అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. మన కోసం మన ప్రాంతం ఈ ప్రచారంలో భాగంగా గిరిజన మోర్చా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ నాయక్, భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మోహన్‌నాయక్, ఇస్లావత్ రవినాయక్, గుగులోత్ శ్రీరామ్ పాల్గొన్నారు.

# బలరాం నాయక్‌కు గెలిపించండి



ప్రజాపక్షం/బూర్గంపాడు: స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ని గెలిపించాలని ఆకాంక్షిస్తూ, ఉపాధి హామీ కూలీ దగ్గరికి వెళ్లి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెల్లకొండ రామారావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవ రావు, పాటి నారాయణరెడ్డి, సాంబ, తేజవత్ రాము, లాలు, నరేష్, మహిళా నాయకురాలు బేబీ, అరుణ, తెలుగుదేశం పార్టీనాయకులు తాళ్లూరు జగదీశ్వర్‌రావు, కాకర్ల సత్యనారాయణ, సిపిఐ నాయకులు పేరాల శ్రీనివాసరావు, సాజిద్, జహీర్, సిపిఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, అబీద, కనకం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కెసిఆరే శ్రీరామరక్ష

**-బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి**
**-కవితను భారీ మెజార్టీతో గెలిపించండి**
**-జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత**





ప్రజాపక్షం/బూర్గంపాడు: తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్‌నే శ్రీరామరక్ష అని, బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. మంగళవారం ముసలిమడుగు గ్రామ పంచాయితీలో రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి మాలోత్ కవితని గెలిపించాలని కోరుతూ ఆమె డబుల్ బెడ్ రూం ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి మాలోత్ కవితని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు భీమా వంటి అద్భుతమైన పథకాలు అందించినట్లు పేర్కొన్నారు. గత శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీకి ఎంపి ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బిఆర్ఎస్ గెలవాలన్నారు. ఈ ఎన్నిక తెలంగాణ భవిష్యత్తును తలతరాను మార్చే ఎన్నిక అని, ఎవరు మనకు మేలు చేశారో వాళ్ళని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష సాగునీళ్ల మెడికల్ కాలేజీలు నిరంతరం కరెంట్ కేసీఆర్ కిట్టు ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయని, కాంగ్రెస్ వచ్చాక అవన్నీ అమలు కావడం లేదన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడేందుకు ఎంపి అభ్యర్థి మాలోత్ కవితని గెలిపించుకోవాలని కెరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సాగు నీరు అందక, కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని , డిసెంబర్ 9న పంట రుణాలు రెండు లక్షల మాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్‌నే శ్రీరామరక్ష అని, ఆయన హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్సం వెంకన్న, నాయకులు పాయం రాజు, జి నారాయణ, బొద్దుకల సహదేవు, కణితి అంజయ్య, పుణెం వీరస్వామి, నవీన్, తదితరులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**-మాజీ జెడ్‌పిటిసి బట్టా విజయ్‌గాంధీ**



ప్రజాపక్షం/బూర్గంపాడు: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ జెడ్‌పిటిసి బట్టా విజయ్‌గాంధీ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నకిరిపేట, గోపాలపురం పరిధిలోని ఉపాధి హామీ కూలీల వద్దకు చేరుకొని గ్రామంలోని స్థానిక కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని కరపత్రాలు, గ్యారెంటీ కార్డులు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గాంధీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**మార్కెట్ యార్డ్ కూలీల వద్ద ప్రచారం చేపట్టిన మాజీ ఎంపిటిసి నాగరాజు...**

స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా బూర్గంపాడు మండల కేంద్రంలోని ఏఎంసి గోడౌన్ నందు పని చేస్తున్న కూలీల వద్దకు మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ బూర్గంపాడు టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు స్థానిక కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి



ప్రజాపక్షం/ములకలపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఈదేశ ప్రజలకు ఎంతో ఉందని నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచంలో ఉన్నటువంటి 60 ప్రజాస్వామ్య దేశాల యొక్క రాజ్యాంగాలను పరిశీలన చేసి భిన్న మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు ఉన్నటువంటి ఈ భారతదేశానికి ఒక చక్కటి రాజ్యాంగాన్ని మనకు అందించి ఇక్కడి సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర అన్ని రకాల అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు ఉందని, ఈ దేశంలో సామాజిక న్యాయం అందాలని చెప్పి అయన కలలుగన్నారని తెలిపారు. కానీ ఇవాళ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ఈ రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతిని రాజ్యాంగంగా ఏర్పాటు చేయాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేసి అదానీ, అంబానీ లాంటి ప్రైవేట్ వ్యక్తులకు అడ్డగోలుగా దోచిపెడుతున్నదని ఆరోపించారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకొనుటకు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కే నబీ సాహెబ్, జిల్లా అధ్యక్షులు దేవదానం, ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, అశ్వారావుపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, కటికనేని ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి ఆశయాల కోసం పోరాడాలి




ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండలంలోని గుట్టగూడెం గ్రామంలో వంక సురేష్ అధ్యక్షతన అల్లూరి సీతారామరాజు 100 సంవత్సరాల వర్ధంతి సందర్భంగా ఈ సభలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్‌కే ఉమర్ కుంజ కృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం మన్యవీరుడు అల్లూరి బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆదివాసీల హక్కుల కోసం దేశం కోసం పోరాడి ప్రాణాలను అర్పించారు. ఈనాడు దేశంలో ఆక్రమంగా దోచుకుంటున్నారని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజల సొమ్మును గుజరాతీలు అయిన బడా పెట్టుబడిదారులు అయిన అంబానీ ఆదానీలకు పెట్టుబడి దారులకు కార్పొరేట్ సంస్థలకు ఇతర దేశాలకు మన దేశ సంపదను ప్రపంచ దేశాలకు అప్పచెప్పుతున్నారు. మతం పేరుతో ఆదివాసీలపై ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై దాడులు చేస్తున్నారని, ఆదివాసీలు మైనార్టీలు ఎస్సీలు అందరూ దేశం కోసం యువతరం మరో స్వతంత్ర పోరాటానికి మతోన్మాదానికి త్రీకంగా పోరాడాలని ఆశయాల సాధనలో దేశం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పివైఎల్ నాయకులు సవలం శేషుబాబు, దుబ్బ వెంకటేశ్వర్లు, సవ్వాల ఆదినారాయణ, దొబ్బా పూర్ణచంద్రరావు, కొర్రి సీతారాములు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాండమైజేషన్ పూర్తి



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల రాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ప్రియాంక ఆలా తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 344 బ్యాలెట్ యూనిట్లకు రాజకీయ నాయకుల సమక్ష్యంలో రాండమైజేషన్ పూర్తి చేసినట్లు చెప్పారు. ఇల్లందు నియోజకవర్గానికి 20, కొత్తగూడెం నియోజకర్గానికి 32 కంట్రోల్ యూనిట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ దారా ప్రసాద్, డిప్యూటీ తహాశిలాద్ర్ రంగ ప్రసాద్, ఎన్ఐసి సుశీల్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్, కాంగ్రెస్ పార్టీ నుండి లక్ష్మ ణ్ అగర్వాల్, బిజెపి నుండి నోముల రమేష్, బిఎస్‌పి నుండి ఆనందరావు, సిపిఎం నుండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్ పోస్టుల తనిఖీ

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఎస్‌పి రోహిత్ రాజ్ అంతరాష్ట్ర చెక్ పోస్టును ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 24 గం.పాటు సిబ్బంది తనిఖీలు చేస్తున్నారని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో 12 అంతరాష్ట్ర చెక్ పోస్టులను, 04 అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన తనిఖీల్లో రూ.1 కోటి 19 లక్షల 50 వేల 351 నగదు, 2502 లీటర్ల మద్యం, 828 కేజీల గంజాయి, రూ.11,22 వేల విలువు చేసే బంగారు, వెండి వస్తువులు స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు. పెనగడప, దమ్మపేట, ఆళ్లపల్లి, అశ్వారావుపేట చెక్ పోస్టులను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అశ్వారావుపేట అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన ఈవిఎం స్ట్రాంగ్ రూం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. ఎస్‌పి వెంట పాల్వంచ డిఎస్‌పి సతీష్ కుమార్, అశ్వారావుపేట సిఐ జితేంధర్ రెడ్డి, ఎస్సైలు శ్రీనివాస్, రామకృష్ణ, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తో పాటు పలువురు సిబ్బంది ఉన్నారు.

## చెక్‌పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



ప్రజాపక్షం/ అశ్వారావుపేట : రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అంతరాష్ట్ర అంతర్‌జిల్లా చెక్‌పోస్టులను మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తనిఖీలు చేశారు. అక్రమంగా నగదు మద్యం, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టం జరుగుతుందని ఈసందర్భంగా తెలిపారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 12 అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను, 4 అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఎటువంటి ఆధారాలను లేకుండా తరలిస్తున్న మొత్తం మూడు కోట్ల యాభై మూడులక్షల తొంభై ఐదు వేల నగదును స్వాధీనం చేసుకోవటం జరిగిందని తెలిపారు. అశ్వారావుపేట మండలంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను సందర్శించి అక్కడి విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవిఎంల స్ట్రాంగ్‌రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్‌కుమార్, అశ్వారావుపేట సిఐ జితేందర్‌రెడ్డి, ఎస్సైలు శ్రీనివాస్, శివరామకృష్ణ, దమ్మపేట ఎస్సై సాయి కిరణ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల పనులు పూర్తి చేయాలి



## రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పోలింగ్ కేంద్రాల కనీస సౌకర్యాల కల్పన పనులు ఈనెల 10లోగా పూర్తి చేయాలని ఖమ్మం పార్లమెంటు నియోజక రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపిడివోలు మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా పోలింగ్ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు ఒక రోజు ముందుగానే చేరుకుంటాయని అందుకు వీలుగా ఈనెల 10లోగా మంజూరు పనులన్ని పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 438 పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు రూ. 1350 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ. 25 వేల నుండి రూ. 50వేలు అడ్వాన్స్‌గా ఇచ్చామన్నారు. ఎంపిడివోలకు లక్ష చొప్పున నిధులు విడుదల చేశామన్నారు. ఎంపిడివోలు పనుల పూర్తికి బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో కొత్తగా టాయిలెట్ కం బాత్‌రూంల నిర్మాణాలకు మంజూరు ఇచ్చినట్లు ఇట్టి పనులన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. గత ఎన్నికల్లో పోలింగ్ సిబ్బందికి నీటి అవసరాలకు పంపులు లేని పాఠశాలలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసినట్లు అట్టి ఇబ్బందులు కలుగకుండా ఆయా పాఠశాలల్లో పంపుల నిర్మాణాలకు మంజూరులు ఇచ్చామని అట్టి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఎస్డిఎఫ్, సిడిఎఫ్‌ల కింద చేసిన మంజూరు పనులు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ రోజుకు ముందు రోజు, పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో క్యూలో ఉన్న ప్రతి ఒక్కరికి నీడ ఉండాలన్నారు. ఈ దిశగా షామియానాల ఏర్పాటుకు కార్యాచరణ చేయాలన్నారు. చల్లని తాగునీరు అందించాలని ఆయన తెలిపారు. వడగాల్పుల దృష్ట్యా పోలింగ్ సిబ్బంది సౌకర్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ రోజున సీనియర్ సిటిజన్స్, దివ్యాంగుల రవాణాకు వాహనాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అట్టి వాహనాలకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు స్టిక్కరింగ్ చేయాలన్నారు. ఈ వాహనాలను పోలింగ్ కేంద్రం లోపలకు క్యారిడార్ వరకు అనుమతించేలా చూడాలని ఆయన తెలిపారు. ఏర్పాట్లలో ఎక్కడ లోపాలు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణతో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిఈవో సోమశేఖర శర్మ, జెడ్పి సిఈవో వినోద్, డిపివో హరికిషన్, మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివ కుమార్, పీఆర్ ఎస్ఈ చంద్రమౌళి, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్యాంప్రసాద్, విద్యాశాఖ ఇఇ నాగేశు, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు తావివ్వొద్దు : కలెక్టర్




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో ఎక్కడ తాగునీటికి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో తాగునీటి సరఫరాపై కలెక్టర్ విపి గౌతమ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా అధికారులు తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బుధవారం సాయంత్రం లోగా ఖమ్మం నగర పాలక సంస్థ కు నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరాలో నాణ్యత విషయమై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్రిట్‌మెంట్ ప్లాంట్ నుండి సురక్షిత తాగునీరు సరఫరా చేస్తున్నప్పటికీ ఎక్కడైనా లీకులు ఉంటే నీరు కలుషితమవుతుందని ఇందుకై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లీకేజీలను వెంటనే నియంత్రించాలన్నారు. తాగునీటి వనరులు లేని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. కొత్త కాలనీలకు లైన్లు వేసి కనెక్షన్లు ఇచ్చి నీటి సరఫరాకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. బోర్లు ఎండిపోయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. తాగునీటి సమస్యలకు వెంటనే స్పందించాలన్నారు. అధికారులు సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, మిషన్ భగీరథ ఎస్ఈ సదాశివకుమార్, జెడ్పిసిఈవో వినోద్, డిఆర్డివో సన్యాసయ్య, డిపివో హరికిషన్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూడిక మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** చెరువుల్లోని పూడిక మట్టిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ పనుల కింద చెరువుల్లో పూడికతీత పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని చిన్న , సన్నకారు రైతులు సంబంధిత ఎంపిడివో, అదనపు ప్రోగ్రాం అధికారులను సంప్రదించి ట్రాక్టర్ రవాణా ఖర్చును భరించి ఉచితంగా పూడిక మట్టిని తమ పంట పొలాలలకు తీసుకెళ్లవచ్చునన్నారు. ఉపాధి హామీ కింద జిల్లాలోని 20 మండలాల్లో 304 చెరువు పూడికతీత పనులు 277 గ్రామ పంచాయితీలలో జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. చెరువు పూడిక తీత ద్వారా వచ్చిన మట్టిని ఇప్పటి వరకు 3820 మంది రైతులు తమ పొలాలకు తరలించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పూడిక మట్టితో చాలా లాభాలు ఉన్నట్లు తెలిపారు. పూడిక మట్టి పంటకు జీవమన్నారు. చెరువు మట్టిలో ఎన్నో పోషక విలువలుంటాయని తగినంత పాళ్లలో నత్రజని, పోటాషియం, ఫాస్ఫరస్, జింక్, బోరాన్, సేంద్రియ కార్బన్ పదార్థాలు మొక్కల ఎదుగుదలకు దోహదం చేసే బ్యాక్టిరియాలు పూడిక మట్టిలో ఉన్నాయని పరిశోధనల్లో తేలిందని ఆయన తెలిపారు. రైతులు పూడిక మట్టి వాడడం వల్ల 50 శాతం రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు. పంట దిగుబడి పెరుగుతుందని ఆయన తెలిపారు. పూడిక మట్టి పంటలకు సేంద్రియ ఎరువుగా పని చేస్తుందని, రైతుల పంట సాగుకు అయ్యే ఖర్చు కూడా తగ్గి భూసారం పెరిగి అధిక దిగుబడులు వస్తాయన్నారు. పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# క్రీడాకారులను, కళాకారులను సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సాహిస్తుంది..



**ప్రజాపక్షం/మణుగూరు:** క్రీడాకారులను, కళాకారులను సంస్థ ఎల్లప్పుడూ ప్రోత్సాహిస్తూ నే ఉంటుందని బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న అన్నారు. పాల్వంచ కెటిపిఎస్ వి అండ్ విఎల్ స్టేజెస్ నిర్వహణలో తెలంగాణ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ కబడ్డీ అథ్లెటిక్స్ టోర్నమెంట్‌ను గత మూడు రోజులు నిర్వహిస్తున్నారు. మంగళవారం బిటిపిఎస్ తరుపున పాల్గొన్న క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనపర్చి కబడ్డీ లో తృతీయ స్థానం, డిస్కష్ త్రో, 800 మీటర్లు పరుగు పందెంలో ద్వితీయస్థానం, లాంగ్ జంప్, జవాలీన్ త్రో , 400 మీటర్ల పరుగు పందెం లో తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్నని జట్టు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ బి.బిచ్చన్న క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ/ఏడిఎం పి.పార్వతి, స్పోర్ట్స్ సెక్రటరీ కల్తీ నర్సింహారావు, జట్టు సభ్యులు, బి.శేషయ్య, డి. రవి, డి.రమేష్, ఎస్ . వెంకటేశ్వర్లు, డి. వెంకటేశ్వర్లు, సీహెచ్. ప్రశాంత్, జి.సతీష్, వి.వేణు, కె.మధు , ఎన్. సురేష్ , కే. రాము. ఎస్.కే మొహినుద్దీన్, యం.డి ఆమీర్ ఖాన్, మేనేజర్ ఆర్. మురళి , జేజి నాయన తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల తనిఖీ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పాలేరు అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని నాయకన్ గూడెం చెక్ పోస్టు తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ క్రాస్ రోడ్డులో గల జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి తనిఖీ చేశారు. ఈనెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమ రవాణా జరగకుండా పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఉంచాలని తెలిపారు. సరిహద్దు ఇరువైపులా వచ్చి పోయే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. తనిఖీల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలయ్యేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా తనిఖీల వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఎవరైనా నగదును వెంటబెట్టుకుని ప్రయాణాలు చేయాల్సి వస్తే సరైన ఆధారాలు కలిగి ఉండాలని సూచించారు. ఆధారాలు లేనట్లయితే నగదు జప్తు చేస్తారన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చటమే సొసైటీ లక్ష్యం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రజల దాహార్తి ని తీర్చటమే భక్తరామదాసు సర్వీస్ సొసైటీ లక్ష్యమని సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రంలో మంగళవారం మజ్జిగను పంపిణీ చేశారు. మండలంలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన యలమద్ధి లెనిన్ కుమారుడు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా చలివేంద్రంలో మజ్జిగ ను పంపిణీ చేశారు. పుట్టిన రోజు పేరుతో డబ్బులు వృధా చేయకుండా సేవా కార్యక్రమాలకు వినియోగించిన చిన్నారిని అభినందించారు. ప్రతీ ఒక్కరూ అర్జున్ లా సేవా గుణం ను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రేలా నరసింహారెడ్డి, డి.లక్ష్మి నారాయణ, కె.వీ.చారీ, యలమద్ధి లెనిన్, తిరపయ్య,గణపతిరావు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటిటా ప్రచారం



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని పోలెపల్లి,గోళ్లపాడు గ్రామంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మద్ది వీరారెడ్డి, మద్ది మల్లారెడ్డి ఆధ్వర్యంలో రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటిటా ప్రచరాన్ని మంగళవారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఐ,సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ ఖమ్మంలోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ఎన్నికల పోలింగ్ మే13న జరగనుందని హస్తం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ప్రచార ప్రతులను ప్రజలకు పంపిణీ చేశారు. అదేవిధంగా సిపిఐ,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంవీ,పాలెం గ్రామంలో రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి బోస్‌రెడ్డి, సింగిరెడ్డి రామిరెడ్డి, మద్ది వెంకట్‌రెడ్డి, తేజావత్ పంతుల్‌నాయక్, సావిడి కరుణాకర్, సంపేట శ్రీను, రుద్ర ఉపేందర్, గుండు రమేష్, పరికెపల్లి సుదర్శన్, రుద్ర వెంకటేశ్వర్లు, తల్లపల్లి వెంకటేశ్వర్లు, చామకురి వెంకటనరసయ్య, ఈడప నరసింహారావు, రాచకొండ సైదులు, మొక్క బ్రహ్మం, సిపిఐ, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామా విజయాన్ని కాంక్షిస్తూ ఉపాధికూలీల పని ప్రదేశాలలో ప్రచారం



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం, ముత్తగూడెం, ఆరోకోడు, కాచిరాజుగూడెం గ్రామాలలోని ఉపాధికూలీల పనిప్రదేశాలలో ఖమ్మంలోక్‌సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారాన్ని బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం నిర్వహించారు. దీనికి మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి హాజరయ్యి మాట్లాడారు..మే13న జరగనున్న ఎన్నికల పోలింగ్‌లో కారుగుర్తుపై ఓటు వేసి నామాను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, జెడ్పిటీసీ సభ్యులు యండపల్లి వర ప్రసాద్, ఏదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు వెంపటి ఉపేందర్, షేక్ మైబల్‌సాబ్, నారపాటి రమేష్, ఏపూరి తరుణ్, షేక్ రఫీ, బుద్ధి రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లం వేణు ఒంటెద్దు పోకడలతోనే

# బిఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నాం..



**- విలేకరుల సమావేశంలో గోళ్లపాడు నేతలు**
**- రఘురాంరెడ్డి విజయానికి స్వచ్ఛందగా పని చేస్తామని ప్రకటన**

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** బెల్లం వేణు ఒంటెద్దు పోకడలతోనే బిఆర్ఎస్ పార్టీకి తామంత రాజీనామ చేస్తున్నాం అని ఎస్‌సిసెల్ నాయకుడు కొప్పుల ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని సత్యనారాయణపురంలో గల ఓ ఫంక్షన్‌హాల్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి సభ్యత్వాలకు రాజీనామ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ...మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేయడంతో పాటు పార్టీకి విధేయులుగా పని చేశామన్నారు. కానీ బెల్లం వేణు తమను అనేక అవమానాలకు గురి చేస్తూ పార్టీ మీటింగ్‌లకు సైతం దూరం పెట్టినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి అతనిలో ఎటువంటి మార్పు రాలేదు సరికదా ఇంకా అధికారంలోనే ఉన్నాననే భావనలోనే ఉన్నాడన్నారు. వన్‌మ్యాన్‌షోను కనబరుస్తూ జీవితకాలం మండల అధ్యక్షుడిగా తానే కొనసాగాలన్న ధోరనిలో ఆయన వ్యవహారశైలి ఉందని ఆరోపించారు. ఇది తమకు మాత్రమే జరుగుతున్న అవమానం కాదని, మండలంలో ఉన్న బిఆర్ఎస్ శ్రేణులందరిది ఇదే పరిస్థితి అన్నారు. జిల్లా పార్టీ దృష్టికి జరుగుతున్న పరిణమాలను వివరించిన పెడచెవిన పెట్టి వేణుకే వత్తాసు పలుకుతున్నారన్నారు. ఇక విసిగివేశారిపోవడంతోనే బిఆర్ఎస్ పార్టీకీ, సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానికుడు కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామానికి చెందిన రామసహాయం సురేందర్ రెడ్డి కుమారుడు రఘురాంరెడ్డి ఖమ్మం లోక్‌సభ అభ్యర్థిగా పోటి చేస్తున్నారని, ఆయన గెలుపుకోసం తాము స్వచ్ఛందగా పని చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సురేందర్‌రెడ్డి 4సార్లు ఎమ్మెల్యేగా..4సార్లు ఎంపీగా పని చేసి తన సొంత ఆస్థులను ప్రజల కోసం పంచి పెట్టిన మహోనత్తమైన వ్యక్తి అన్నారు. ఆయన వారసుడిగా రాజకీయాలలోకి వచ్చిన రఘురాంరెడ్డి ద్వారా తమ గ్రామంతో పాటు,మండలం అభివృద్ధిలో కొనసాగుతుందన్న విశ్వాసం ఉందన్నారు. కావున మే 13న జరిగే ఎన్నికల పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. రాజీనామ చేసిన వారిలో ఖమ్మం మార్కెట్‌కమిటీ ఎక్స్ డైరెక్టర్ శాబాద్ మాధవరెడ్డి, మాజీ ఎంపిటీసి తొండల రవి, మద్ది బ్రహ్మానందరెడ్డి, కొప్పుల సునీల్ ఉన్నారు.

## సిపిఎం సానుభూతి పరురాలు పార్వతమ్మ మృతి



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సానుభూతిపరురాలు బొడ్డు పార్వతి(93) అనారోగ్యంతో మంగళవారం ఇంటివద్ద మృతి చెందింది. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్లపల్లి మోహన్‌రావు భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు బొడ్డు కోటయ్య పార్టీశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకులు తమ్మినేని రంగారావు, కే. నర్సయ్య, ఊరడి సుదర్శన్‌రెడ్డి, యలమద్ది వెంకటనారాయణ, జి. ఉపేందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు దండ్యాల వెంకటేశ్వరరావు, నాగండ్ల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## హీరో వెంకటేష్‌ను కలిసిన యువజన నాయకులు జవ్వాజి నాగరాజు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన యువజన కాంగ్రేస్ నాయకుడు జవ్వాజి నాగరాజు మంగళవారం ఖమ్మం పర్యటనకు వచ్చిన సినీ హీరో, ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసాయం రఘురాంరెడ్డి వియ్యంకుడు విక్టరీ వెంకటేష్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మా రోశయ్య తదితరులు ఉన్నారు.

## ములకలపల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్





**ప్రజాపక్షం/ములకలపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మంగళవారం పాల్వంచ మున్సిపాలిటీ, ములకలపల్లి మండలంలో అమ్మ ఆదర్వ పాఠశాల పనులు, పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో వసతులు, త్రాగునీటి సమస్యలు, ఉపాధి హామీ పథకం పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాల్వంచ బస్టాండ్ ఏరియా, రాజీవ్ మార్కెట్ రోడ్, శాస్త్రీ బొమ్మ రోడ్ ప్రాంతాలలో పారిశుద్ధ్య, మురుగు కాలువల పూడిక తీయుట, చెత్త సేకరణకు పురపాలక సంఘం సిబ్బంది ఏ విధంగా చేస్తున్నారని ప్రజల వద్ద అభిప్రాయం తీసుకున్నారు. మార్కెట్ రోడ్‌లో ఇరువైపులా ఉన్న డ్రైన్ల మూతలు తొలగించి తక్షణమే పూడిక తీత పనులు చేట్టమని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా అనుమతి లేకుండా ఉన్న ఆక్రమణలను తొలగించమని మున్సిపాల్ కమిషనర్‌కు ఆదేశించారు. అదే విధంగా పాతగంగారం పంచాయితీలో వలస ఆదివాసీ గ్రామంలో పర్యటించి, ఆ ప్రాంతంలోని సమస్యలను ఆదివాసీలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డివో విద్యా చందన, మున్సిపాల్ కమిషనర్ స్వామి, పాల్వంచ తహసీల్దార్ వేణు, ములకలపల్లి ఎంపిడివో భారతి, ఎంఈవో శ్రీరామ్ మూర్తి, ఎస్ఐ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించాలి

**ప్రజాపక్షం/వైరా:** తీన్మార్ మల్లన్నను ఈ నెల27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పలు గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువతి యువకుల వద్దకు వెళ్లి ఓటును రిపోర్ట్ కాకాటి వినోద్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ తీన్మార్ మల్లన్నపై ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రులు ఏ విధంగా అయితే ఆదరణ చూపారో మరోసారి ఇదే ఆదరణ చూపించి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించి చట్టసభల్లోకి పంపించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ, శివజ్యోతి, మధు, దుర్గారావు, సాయి సురేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా ఓటును వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/ములకలపల్లి:** స్వచ్ఛందంగా ఓటును వినియోగించుకోవాలని కొత్తగూడెం డిఎస్‌పి అబ్దుల్ రహమాన్ అన్నారు. మంగళవారం చంద్రుగొండలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఉన్న విలువ మరో దానికి లేదన్నారు. నిర్భయంగా నిజాయితీగా తనకు నచ్చిన పార్టీకి, వ్యక్తికి ఓటు వేసే హక్కు కలిగి ఉన్నారన్నారు. పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ మాచినేని రవి, కొత్తగూడెం డివిజనల్ లోని పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యతకు తిలోదకాలు..!

**-ఏడాది గడవకుముందే సీసీ రోడ్డుకు పగుళ్లు**
**-పట్టించుకోని అధికారులు**





**ప్రజాపక్షం/సుజాతనగర్:** సీసీ రోడ్డు నిర్మాణం ఏడాదికాకముందే పగుళ్లు ఏర్పడి కంకర తేలి దర్శనమిస్తుంది. సుజాతనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు ఎంజీఎన్ ఆర్ఇజిఎస్ నిధుల నుండి సుమారు 25 లక్షల రూపాయలతో నిర్మించారు ఎన్నో ఏళ్ల తరబడి ఎంతోమంది అధికారులను, ప్రజాప్రతినిధులను ఆ గ్రామస్తులంతా వేడుకోగా రోడ్డును మంజూరు చేశారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్, పంచాయతీరాజ్ అధికారులు కుమ్మక్కై నాసిరకంగా నాణ్యత లేకుండా రోడ్డును నిర్మించారు. రోడ్డు వేసేటప్పుడు స్థానికంగా దొరికే ఎదుల వాగు నుండి ఇసుకను తరలించి రోడ్డు నిర్మాణం చేపట్టారు. అప్పటికి స్థానికంగా ఉన్న కొందరు రోడ్డు నిర్మాణానికి నాణ్యమైన ఇసుక వాడాలని తెలిపిన కాంట్రాక్టర్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదు అని గ్రామస్తులు వాపోతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయి అయిన తర్వాత వాటర్ క్యూరింగ్ సరిగా చేయకపోవడం, రోడ్డు పూర్తిగా దెబ్బ తినటం పెద్ద సమస్యగా మారింది. ఇటీవల కొత్తగూడెం శాసనసభ్యులు ఒక సమావేశంలో పంచాయతీరాజ్ అధికారులకు నాణ్యత లేకుండా నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. గొల్లగూడెం గ్రామానికి చెందిన నాణ్యత లేని రోడ్డు సమస్యపై ఎమ్మెల్యేకు వివరించగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డు పనులను వెంటనే నిర్మించాలని తెలిపారు. ఆయన పంచాయతీరాజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. మంగళవారం గొల్లగూడెం గ్రామస్తులంతా రోడ్డును చూపిస్తూ పది కాలాలపాటు ఉండాల్సిన సిసి రోడ్డు అంతా పగుళ్లు ఏర్పడి కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు దక్కించుకున్న నాసిరకంగా నిర్మించిన కాంట్రాక్టర్ పంచాయతి రాజ్ అధికారులు స్పందించి తమ రోడ్డు పనులను పరిశీలించి, నాణ్యతతో నిర్మించాలని లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

## నామను భారీ మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/ చింతకాని :** ప్రజల పక్షాన నిలబడే నామా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపించాలని మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు ఓటర్లను కోరారు. చింతకాని మండలం నాగిలిగొండలో ఉపాధి హామీ కూలీలతో కలిసి నామా విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కొండబాల మాట్లాడుతూ నామా నాగేశ్వరరావు పార్లమెంట్‌కు పంపితే ప్రజల పక్షాన తెలంగాణ హక్కుల కోసం పోరాడుతాడని అన్నారు. కారు గుర్తుపై ఓటేసి నామ నాగేశ్వరరావు భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, నాయకుడు మంకెన రమేష్, గడ్డం శ్రీను, గురిజాల హన్మంతరావు చాట్ల సురేష్, భగవాన్ వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నామ గెలుపుకె జోరుగా ప్రచారం

**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** ఖమ్మం పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం బాబు క్యాంపులో ఎంపిటిసి, టిబిజికెఎస్ రీజనల్ సెక్రటరీ కూసన వీరభద్రం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి బాబు క్యాంపులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరరును ఎండగడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, ప్రజలే స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరును విమర్శిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుక చందర్, రవి, నవీన్, యోగానందం, దీపక్, బాబా, మీసాల లలిత, పి.లలిత, జుబేదా, జాహేదా, రూబీనా, కళావతి, అనిత తదితరులు పాల్గొన్నారు.